ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్

శిథిలావస్థలో ఉన్న ఎస్సీ హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

ఉండవెల్లి/అలంపూర్, జూలై 25: మండలం కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను కలెక్టర్ సంతోష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ప్రియదర్శినితో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల సామర్థ్యాలు, రాత్రి భోజనం, వంటగది, ఆర్‌వో ప్లాంట్‌ను పరిశీలించారు. ప్రస్తుతం అద్దె భవనంలో 3గదుల్లో 3వ తరగతి నుంచి పదో తరగతి వరకు 120మంది విద్యార్థులు ఉంటున్నట్లు అధికారులు కలెక్టర్ వివరించారు. 1990-91సంవత్సరంలో ఎకరం స్థలంలో ఎస్సీ హాస్టల్ భవనం ప్రారంభించి 2018సంవత్సరం వరకు విద్యార్థులకు వసతి కల్పించినట్లు వివరించారు. హాస్టల్ భవనంలో గదులు నెర్రెలుబారి పైకప్పు నుంచి పెచ్చులూడుతున్నాయని దీంతో ఐదేండ్ల నుంచి అద్దె భవనంనలో హాస్టల్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. నూతన భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేసుకొని రావాలని సంక్షేమ శాఖ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను కలెక్టర్ సంతోష్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈవో పురేందర్‌కుమార్ అర్చకులతో కలిసి స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సలీమొద్దీన్, ఏఎస్‌డబ్ల్యూ సరోజ, ఎస్‌డబ్ల్యూవో శేఖర్, వార్డెన్ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి: డీఈవో

కొత్తకోట, జూలై 25 : పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు ఢిల్లీ ఒలింపియాడ్ పాఠశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వెనుకబడి ఉంటారని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలని, క్రమంగా పాఠశాలకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

● లీడ్ బ్యాంక్ మేనేజర్ కిశోర్

మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్

పెబ్బేరు, జూలై 25 : వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిరుద్యోగులకు ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కిశోర్ అన్నారు. గురువారం పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి పెబ్బేరు, శ్రీరంగాపురం, చిన్నంబావి, వీపనగండ్ల, పాన్‌గల్ బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పేద యువతను చైతన్యవంతులను చేసి, వారి ఉపాధికి అవసరమయ్యే శిక్షణ ఇచ్చి ఆర్థికాభివృద్ధికి తోడ్పడటమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సమావేశంలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ఈడీలు మల్లికార్జున్, దిలీప్‌తో పాటు పెబ్బేరు, చిన్నంబావి ఎంపీడీవోలు హాజరయ్యారు.

'హామీల అమలులో కాంగ్రెస్ కాలయాపన'

అలంపూర్, జూలై 25: అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బుక్కాపురంలో బీజేపీ మండలాధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల అమలులో జాప్యం చేస్తుందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు బీజేపీ హైకమాండ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు లక్ష్మణ్, బూత్ అధ్యక్షుడు ధనారెడ్డి, సాయిబాబా, రమేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

పాఠశాలకు సైన్స్ పరికరాలు వితరణ

సైన్స్ పరికరాలను అందజేస్తున్న పూర్వపు విద్యార్థి

మల్దకల్, జూలై 25 : మండలంలోని బిజ్వారం జెడ్పీ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి డాక్టర్ అశోక్‌కుమార్ ప్రియాంక దంపతులు రూ.27విలువ గల సైన్స్ పరికరాలను గురువారం హెచ్ఎం మహేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకొన్నాని, ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చేప్పే పాఠాలను శ్రద్ధగా విన్నాలన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఉద్యోగాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎంతోపాటు మాజీ సర్పంచ్ తిమ్మప్ప నాగమ్మ,నగేశ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం. 1-5-73/2/ఉ, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సర్వే నెం. 565/ఈ విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) పత్రాలు కలిగి ఉన్న అగ్రికల్చర్ ఆస్తికి సంపూర్ణ యజమాని, సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయునది ఏమనగా. సర్వే నెం.565/ఈ, విస్తీర్ణం ఎ.0.30 గుంటలు (పాస్ బుక్ నం. టి01020011634, ఖాతా నెం.2663) ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం.1830/2021 వారం రోజుల క్రితం పోయినది. కావున ఎవరికైన దొరికినచో అట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కాపీలను ఈ క్రింది అడ్రస్‌కు పంపగలరు.

పుడుతల భాస్కర్ తండ్రి లేట్ జంగా రావు, వయస్సు: 53, నివాసము: ఇంటి నెం.1-5-73/2/ఉ, న్యూటౌన్, మహబూబ్‌నగర్ జిల్లా గారి సెల్ నెం. 9346794570.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

● ఇన్‌చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పాన్‌గల్, జూలై 25: విధి నిర్వహణలో ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం ఉదయాన్నే మండలకేంద్రంతో పాటు గోప్లాపూర్, రే మద్దులలో కలెక్టర్ పర్యటించారు. ఈసందర్భంగా పరిసరాల పరిశుభ్రత, పారిశు ధ్యం, వనమహోత్సవం, ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. మండలకేంద్రంతోపాటు గోప్లాపూర్, రేమద్దుల ఉన్న త పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మౌలిక వసతులపై ఆరా తీశారు. అదేవిధంగా తాసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వివరాలు తెలుసుకున్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించి ఆర్డీవో లాగిన్‌కు పంపించాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని కోరారు. జిల్లా గ్రామణాభివృద్ధిశాఖ అధికారి ఉమాదేవి, తాసీల్దార్ సుభాష్‌నాయుడు, డీటీ అశోక్‌నాయుడు, ఎంపీవో రఘురాములు పాల్గొన్నారు.



గోప్లాపూర్ నర్సరీలో మొక్కల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పారిశుధ్యంపై దృష్టిసారించాలి

వనపర్తి టౌన్, జూలై 25: మున్సిపాలిటీ సిబ్బంది, అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో ఆయన పర్యటించి కాలనీలోని పరిస్థితులను పరిశీలించారు. ఖాళీ ప్లాట్‌లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేలా యజమానులకు ఆదేశించారు. లేకపోతే మున్సిపాలిటీ ద్వారా శుభ్రం చేయించి యజమానిపై జరిమానా వేయించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ , ఏఈ, డీఈ ఉన్నారు.

నాటిన మొక్కను సంరక్షించాలి

కొత్తకోట, జూలై 25 : నాటిన ప్రతిమొక్కనూ సంరక్షించాలని సీఐ రాంబాబు అన్నారు. గురువారం వన మహోత్సవంలో భాగంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయనతో పాటు ఎస్సై మంజునాథ్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం నాటే మొక్క భవిష్యత్ తరాలకు ఫలాలను అందిస్తాయన్నారు. ప్రతి ఇంటి ముందు పది మొక్కలు నాటుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై సాగర్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, కురుమన్నగౌడ్, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్క నాటాలి

ఆత్మకూరు, జూలై 25 : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ ఒక మొక్కనాటాలని ఎస్సై నరేందర్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆటో యూనియన్ ప్రతినిధుల సహకారంతో ఠాణా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తేనే పర్యావరణం పరిఢవిల్లుతుందన్నారు. రేపటి భావితరాల భవిష్యత్‌కు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

అయిజ, జూలై 25: మండలంలోని ఉప్పల మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి (74) బుధవారం మృతి చెందాడు. గురువారం ఈశ్వర్‌రెడ్డి భౌతికకాయానికి పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాల వేసి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

పురుగుమందు తాగి యువకుడి మృతి

మానవపాడు, జూలై 25: పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండలంలోని అమరవాయికి చెందిన పెద్దరాము కుమారుడు కౌశిక్ (21) హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాలలో బీఎస్సీ అనస్థీషియా మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురై ఈనెల 23న మంగళవారం పశువుల కొట్టంలో పురుగు మందు తాగాడు. విషయం గ్రహించిన కుటుంబ సభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు. బుధవారం రాత్రి పరిస్థితి విషమించి కౌశిక్ మృతి చెందాడని ఎస్సై తెలిపారు. కౌశిక్ తండ్రి పెద్దరాము ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కల్లు దుకాణాలపై దాడులు

మల్దకల్, జూలై 25 : మండల కేంద్రంలోని కల్లు దుకాణాలపై స్టేట్ టాస్క్ ఫోర్స్, నార్కొటిక్స్ డ్రగ్స్, డీఆర్ఐ జిల్లా రెవెన్యూ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఇన్‌స్పెక్టర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల విషయం గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ముఖ్యంగా ఈ దాడుల్లో కల్లు తాగిన వారి మూత్ర, రక్త పరీక్షలు, ప్రస్తుతం షాపుల్లో ఉన్న కల్లు నమూనాలు సేకరించారు. ఈ దాడులు జరిగిన రెండు రోజులు గడుస్తున్నా అధికారుల గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై ఏఎస్సై ఈశ్వరయ్యను వివరణ కోరగా కేసు విషయం సీఐ ఆధ్వర్యంలో నడుస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సీఐ భీంకుమార్‌ను వివరణ కోరగా మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయిందో లేదో అక్కడే వివరాలు తెలుసుకోవాలని సీఐ తెలిపాడు.

ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేయాలి

ఆత్మకూరు, జూలై 25 : పట్టణంలోని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటుచేసుకున్న మున్సిపల్ సిబ్బంది సమావేశంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండేలా, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. పట్టణంలోని ఎవరి ప్లాట్లను వారే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగు, దుర్గంధం ఎక్కడ కనబడినా తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్గో సేవలు ప్రారంభం

అమరచింత, జూలై 25 : మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గురువారం టీజీఎస్, ఆర్టీసీ కార్గో సేవల కేంద్రాన్ని ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అందించే కార్గో సేవలకు మంచి స్పందన వస్తుందని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అనేక చోట్ల ఆర్టీసీ కార్గో సేవలను అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పృథ్వీరాజ్, శ్రీనివాస్, శరత్, రాజ్‌కుమార్, మసుద్, ఏజెంట్ బాలకృష్ణ ఉన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకుంటే క్రిమినల్ కేసులు

● అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

గద్వాల,జూలై 25 : 14 ఏండ్లలోపు మైనర్లను పనిలో పెట్టుకుంటే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ జూలై 1 నుంచి 31వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్‌లో పట్టుబడిన బాల కార్మికులను వారు తిరిగి చదువుకునేందుకు వసతి గృహాల్లో చేర్పిస్తామన్నారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ టీంలు చురుకుగా పని చేస్తున్నాయని ఇప్పటి వరకు 14మంది బాల కార్మికులను రక్షించినట్లు తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇటుక బట్టీలు, భవన నిర్మాణాల్లో పనిచేసే పిల్లలను గుర్తించి వారిని కాపాడాలని డీసీపీవోలను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సుధారాణి, ఇందిర, సహదేవుడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

బయటపడిన కాంగ్రెస్ వర్గ విభేదాలు

అమరచింత, జూలై 25 : మండలంలో కాంగ్రెస్‌పార్టీలో వర్గవిభేదాలు మరోసారి బయటపడ్డాయని సీనియర్ నాయకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం విప్‌గా, మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్‌గా పనిచేసిన దివంగత వీరారెడ్డి జయంతి వేడుకలు నిర్వహించడానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వర్గీయులు సుముఖత చూపకపోవడమే ఇందుకు నిదర్శనమంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం కోల్పోయినప్పుడు మక్తల్ నియోజకవర్గంలో కనీసం జెండా పట్టే నాయకుడు లేని సమయంలో దివంగత వీరారెడ్డి, ఆయన మరణం అనంతరం తనయుడు ప్రశాంత్‌రెడ్డి సొంత నిధులతో పార్టీ కార్యక్రమాలను చేపట్టి గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. అయితే ఇప్పుడు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరిని గెలిపించగా అప్పట్లో అమరచింత జాడలేని నాయకులు నేడు ఆత్మకూర్, అమరచింత మండలాల్లో చిన్న, చిన్న ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎంతో హంగామా చేసే వాళ్లు అమరచింతకు రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వీరారెడ్డి జయంతిని చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో విస్మయానికి గురిచేస్తోందని సీనియర్ నాయకులు అంటున్నారు.

మండల కేంద్రంలో..

మండలకేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నారాయణపేట కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంతరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వీరారెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీరారెడ్డి చిత్రపటానికి ప్రశాంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు విష్ణు, తిరుమలేశ్, సీనియర్ నాయకులు కుమ్మరి బాలస్వామి, జుబ్బేర్, జాన్, మన్నన్, అయూబ్, వెంకటేశ్ ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ కేటాయింపుపై నిరసన

అమరచింత, జూలై 25: మూడోసారి అధికారంలోకి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దఎత్తున నిధులను కేటాయించి తెలంగాణపై వివక్షను చూపిందని సీపీఎం మండల నాయకులు వెంకటేశ్, అజయ్ ఆరోపించారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన చేపట్టి మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా ప్రకటించాలని కోరారు. అలాగే తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేశ్, బుచ్చన్న, శ్రీనివాసులు, విజయ్ ఉన్నారు.

అమరచింతలో నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

టెండర్లకు ఆహ్వానం

వనపర్తి టౌన్, జూలై 25 : వనపర్తి డిపోతో పాటు జిల్లాలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న దుకాణ సముదాయాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత, ఖిల్లా ఘణపురం బస్టాండ్ ఆవరణలో వ్యాపారం చేసేవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. మ్యానువల్ టెండర్లు పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, ఖిల్లా ఘణపురం షాపులు ఆక్షన్ ద్వారా వనపర్తి బస్టాండ్‌లో 1,9, పెబ్బేరు బస్టాండ్‌లో 1, కొత్తకోటలో 8వ షాపు పీ1, పీ3 షాపు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు , ఆత్మకూర్ బస్టాండ్‌లో 3,4 నెంబర్లు గల దుకాణ సముదాయాలకు ఆక్షన్ ఉంటుందున్నారు. ఈ టెండర్లకు ఆగస్టు 7వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు, ఆక్షన్‌కు ఆగస్టు 31 వరకు ఉంటుందన్నారు. ఇతర వివరాలకు ఆయా బస్టాండ్‌లలో సంప్రదించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం..

వనపర్తి జిల్లా కేంద్రంలోని అర్బన్ గురుకుల పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి గురువారం ప్రకటనలో తెలిపారు. గెస్ట్ ప్రాతిపదిక హిందీ పండిట్, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అసిస్టెంట్ కుక్‌కు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని , డెమో ద్వారా నియామకం చేపడుతామన్నారు.ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు డీఈవో కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ సమీపంలో గురుకుల అర్బన్ పాఠశాలను సందర్శించాలని సూచించారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

పెబ్బేరు, జూలై 25 : పెబ్బేరు అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన 40మంది రైతులకు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ గురువారం పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీలో గుండు బావి వద్ద ఉన్న వ్యవసాయభూమిని కొందరు రైతులు సాగుచేస్తున్నప్పటికీ వారికి ఎలాంటి పట్టాదారు పాస్ పుస్తకాలు లేవన్నారు. ఈ విషయం తమ దృష్టికి తేవడంతో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో సొంత ఖర్చులతో వారికి న్యాయం చేశామని చెప్పారు. మొత్తం 110మంది రైతులకు గానూ ఇప్పుడు 40మందికి పట్టాపుస్తకాలను అందజేసినట్లు, మిగతా 60మందికి కూడా త్వరలోనే ఇప్పిస్తామని ఆమె తెలిపారు.

పట్టాపుస్తకాలను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ కరుణశ్రీ

చట్టాలపై అవగాహన ఉండాలి

వనపర్తి టౌన్, జూలై 25 : కొత్త చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు కొత్త చట్టాలపై గురువారం అవగాహన కల్పించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికార బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన

ఆత్మకూరు, జూలై 25: మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసేందుకు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ పాల్గొని ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులందరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామంలోని ముందుగా గొల్ల చిన్నమ్మ రూ. 100 ఆర్థికసాయం అందజేయగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తమవంతు ఆర్థిక సాయాన్ని పోలీసులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోటేశ్వర్, యుగంధర్‌రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

'ప్రత్యామ్నాయ' పాట్లు

● బురదలో కూరుకుపోయిన లారీ ● హైలెవల్ వంతెన పూర్తికాక ఇక్కట్లు

అయిజ, జూలై 25: పట్టణంలోని ప్రత్యామ్నాయ రోడ్డుపై వెళ్తున్న భారీ లారీ బురదలో కూరుకుపోయింది. పెద్దవాగుపై నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులు ఏడాదిగా పూర్తికాకపోవడంతో అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ రహదారిపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వారం రోజులుగా ముసురు వాన కురుస్తుండడంతో రోడ్డంతా బురదగుంటగా మారింది. రహదారిపై వెళ్తున్న లారీల్లో ఒకటి బురదలో కూరుకుపోయి నిలిచిపోయింది. దీంతో వాహన డ్రైవర్లు జేసీబీ సహాయంతో వాహనాన్ని బయటకు తీశారు. హైలెవల్ వంతెన పనులు సకాలంలో పూర్తి చేస్తే ఇబ్బందులు తప్పేవని, అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వంతెన పనులు పూర్తికాకపోవడంతో వానకాలంలో తిప్పలు తప్పేలా లేవని వాహనచోదకులు వాపోతున్నారు.

ప్రత్యామ్నాయ రహదారిపై బురదలో కూరుకుపోయిన లారీ

పేరు గొప్ప ఊరు దిబ్బగా బడ్జెట్

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

అయిజ, జూలై 25: 70 పేజీల బడ్జెట్ పుస్తకంలో 70 అబద్ధాలు, చేతగానమ్మకు మాటలెక్కువ అని చెప్పిన ఉపముఖ్యమంత్రి భట్టి మాటలు ఆయనకే వర్తించేలా తెలంగాణ బడ్జెట్ కనిపిస్తుందని, తెలంగాణ బడ్జెట్ పేరు గొప్ప